బరువు తగ్గండి!
నాజూకుగా ఉండండి!
డా. వెలమాన్స్ "లేమా ఫోర్టి" వాడండి




కఠినపథ్యం,
వ్యాయామం
అవసరం
లేదు

డా. వెల్‌మాన్స్
హోమియోపథిక్ లేబొరేటరి, ఢిల్లీవారి

ఇతర మరక్షితమైన హోమియో మందులు

ఫాలిక్లీన్: హెయిర్ టానిక్.
స్టిమాసియాక్: పురుషుల నరముల బలమునకు.
యాంటేటాక్స్: సిగరెట్లు, బ్రాంది అలవాట్లు మాన్పుటకు.
ఎలిక్సర్ విటా–8: అన్ని వయస్సుల వారి జీవశక్తి అభివృద్ధికి.
ఇంప్రూవెక్స్: పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు.
ఆకేర్: మొటిమల నివారణకు, ముఖ వర్చస్సుకు.
రూమాసాల్: కీళ్ళ నొప్పులు, వాపులు నివారణకు
అస్త్రాక్యూర్: ఎలర్జీ, ఉబ్బసం నివారణకు.
రావల్ఫియా ఫోర్టి: అధిక రక్తపోటు తగ్గుటకు.
లూకో ఎఫ్ టానిక్: సమస్త బహిష్టు దోషములకు.
డైజికాప్: అజీర్ణ బాధలు, మలబద్ధకమునకు.
ఆర్నికా ఆమ్లా
హెర్బల్ షాంపూ: జుట్టు రాలుట నివారణకు
కేంతారిడిన్ షాంపూ: చుండ్రు నివారణకు ప్రత్యేక షాంపూ

డిస్ట్రిబ్యూటర్స్:
[redacted] వాసవి హోమియో ట్రేడర్స్ [redacted]
మారుతీ మార్కెట్, సామారంగం చౌక్,
విజయవాడ-1, ఫోన్: 67006

లభించుచోటు: 1) ఎస్.ఎ.కె.ఆర్. హోమియో క్లినిక్, పేర్లవారి వీధి, విజయనగరం. 2) హానిమన్ హోమియో హాల్, విశాఖపట్నం. 3) గోదావరి హోమియో స్టోర్స్, రాజమండ్రి. 4) శారద హోమియో స్టోర్స్, నవరంగ్ టాకీస్ వద్ద, విజయవాడ-2. 5) స్వామి హోమియో మెడికల్ హాల్, బకింగ్‌హామ్ పోస్ట్ ఆఫీస్ రోడ్, విజయవాడ-2. 6) స్వప్న హోమియో మెడికల్ హాల్, ఈనాడు ఎదుట, విజయవాడ-6. 7) ఉపేంద్ర అండ్ కో., గుంటూరు. 8) సుజాత అండ్ కో., గుంటూరు. 9) సదాశివ మెడికల్ హాల్, నెల్లూరు. 10) శ్రీనివాస హోమియోస్టోర్స్, తిరుపతి. 11) శ్రీ శ్రీనివాస హోమియో స్టోర్స్, కర్నూలు. 12) శ్రీనివాస హోమియో స్టోర్స్, గుంతకల్. 13) ఈశ్వర హోమియో స్టోర్స్, నర్సాపురం. 14) శివకిషోర్ హోమియో స్టోర్స్, బ్రాడీపేట, గుంటూరు. 15) కెంట్ హోమియో స్టోర్స్, బందరు. 16) శర్మ హోమియో హాల్, ఏలూరు. 17) శారద బాలాజి హోమియో స్టోర్స్, భీమవరం. 18) సావని ఆయుర్వేదిక్ హోమియో స్టోర్స్, వరంగల్. 19) విజయ హోమియో స్టోర్స్, వరంగల్. 20) శారదా హోమియో స్టోర్స్, St. మేరీస్ రోడ్, సికిందరాబాదు. 21) చైతన్య హోమియో స్టోర్స్, నల్లకుంట, హైదరాబాదు. 22) శ్రీ సత్యసాయి హోమియో స్టోర్స్, కడప. 23) రాధాకృష్ణ హోమియో స్టోర్స్, భీమవరం. 24) వెంకటేశ్వర హోమియో స్టోర్స్, బాపట్ల.

EXPRESS


# మతలబీ...

## మద్రాస్ మహానగరంలో చాలా పెద్ద పట్టు వస్త్రాల షాపది.

ఒక యువకుడు అందమైన యువతితో వచ్చాడా షాపుకి.

యువతి వెయ్యి రూపాయిల చీరొకటి సెలక్ట్ చేసింది. కాని యువకుడు దాన్ని మెచ్చలేదు. చివరికి రెండు వేల చీర వచ్చిందిద్దరికీ. యువతి ముఖం వెలిగిపోసాగింది సంతోషంతో.

యువకుడు రెండు వేలకి చెక్కు రాసి మేనేజర్ కిస్తూ అన్నాడిలా–"ఈ చీర పేక్ చేయించి వుంచండి. ఈ చెక్ క్యాష్ చేసుకోండి. నాల్రోజులు తర్వాత వచ్చి ఈ చీర పట్టుకెళ్తాం"

సరేనని చెక్కు తీసుకున్నాడు మేనేజర్.

అయిదవ రోజు ఆ యువకుడు మళ్ళీ వచ్చాడు ఆ షాపుకి మరో అమ్మాయితో.

"సార్... మేనేజర్‌గారు మిమ్మల్ని పిలుస్తున్నారు." చెప్పింది సేల్స్ గర్లొకామె ఆ యువకునితో.

"డార్లింగ్... జస్టేమినిట్..." అని ఆ అమ్మాయి నక్కడే వదిలి మేనేజర్ దగ్గరకెళ్ళాడు.

ఆ యువకుణ్ణి చూసి మేనేజర్ గాబరాగా "సార్ ... మీ చెక్కు..." అన్నాడు.

చిన్నగా నవ్వాడా యువకుడు.

"బౌన్సయింది కదూ? నేను లక్షాధికారి కొడుకునే ... కాని మా డాడీ వెయ్యి రూపాయిలు దాటిన నా చెక్కులు బౌన్స్ చేయమని స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు బ్యాంక్‌లో. అది బౌన్సవు తుందనీ తెలుసు– అలా కావాలనే కూడా రెండు వేల చీర సెలక్ట్ చేశాను... ఇప్పుడు ఈ నాలుగు రోజుల్లో




నాక్కావలసినంత నాకిచ్చిందీ బౌన్సయిన చెక్కు. థాంక్యూ ఫర్ ది కోపరేషన్... ఇప్పుడు మరో చెక్ ఇచ్చినా తీసుకోండి ... కావాలంటే మీకు సర్వీసింగ్ ఛార్జెస్ ఇచ్చుకుంటాన్లెండి ... ప్లీజ్ డోంట్ మిసండర్‌స్టాండ్..." అన్నాడా యువకుడు.

'ఔరా ... మతలబీ కమాల్‌కా ...' అనుకున్నాడా మేనేజర్ మనసులోనే.

–సుంకర భాస్కరరావు

# మేరా భారత్ మహాన్

ఒక జాతీయ బ్యాంకు ముఖ్య కార్యాలయంలోకి స్టైలుగా ప్రవేశించాడు ఓ బడా ఇండస్ట్రియలిస్ట్. అదే సమయంలో ఓ సన్నకారు రైతు పల్లెటూరిలోని ఆ బ్యాంకు బ్రాంచిని భయపడుతూనే సమీపించాడు. నేరుగా జనరల్ మేనేజర్ గదిలో కెళ్ళాడు పారిశ్రామికవేత్త. 360 క్షణాలు గడిచిన తర్వాతనే మేనేజర్ గది ప్రవేశించాడు వ్యవసాయ శ్రామికవేత్త. సిగరెట్ త్రాగుతూ కుర్చీలో వెనక్కు వాలి కొత్త పరిశ్రమ స్థాపనకు తాను అడిగిన "రెండు కోట్ల ఋణం మంజూరయ్యేందుకు ఒక పక్షం రోజులు కావాలా?" అని దబాయించినట్టుగా అడిగాడు పరిశ్రమ యజమాని. చేతులు కట్టుకొని గుటకలు మింగుతూ నిల్చునే ఎడ్లబండిని కొనేందుకు ప్రభుత్వ పథకం ద్వారా మంజూరైన రెండు వేలు ఎప్పుడిస్తారు? అని దీనంగా అర్థించాడు రైతుకూలీ. "చేద్దాం" అంది ఊగుతున్న జనరల్ మేనేజర్ తల. "చూద్దాం" అంది తూగుతున్న బ్రాంచి మేనేజర్ తల. మూడు గంటలు గడవక మునుపే ఒక నక్షత్ర హోటల్లో, ఎ.సి. గదిలో, విస్కీ మత్తులో, అందుకోనున్న ఇంకో సుఖం మత్తులో ఋణ దరఖాస్తులో సంతకం చేశాడు జి.ఎం. మూడు నెలలకు పైగా మండుటెండల్లో జీవచ్ఛవంలా తిరిగి, తిరిగి ఋణం పొందాడు రైతు సోదరుడు. కమీషన్‌గా ముట్టిన రెండు లక్షల్ని స్విస్ బ్యాంకుకు చేర్చాడు జనరల్ మేనేజర్. పది పర్సెంటు 'లంచవం'గా ముట్టిన రెండు వందల ఇండియన్ కరెన్సీని జేబులో చేర్చాడు బ్రాంచి మేనేజర్.

* * *

మూడు గ్రీష్మాలు గడిచినాయి. జి.ఎం. ఎం.డి.




అయ్యాడు, బి.ఎం. రీజనల్ మేనేజర్ అయ్యాడు. బడా ఇండస్ట్రియలిస్ట్ పాపం! "ఒక్క పైసా కట్టలేక పోయాడు—"! వడ్డీతో సహా ఋణం మొత్తం 'బ్యాడ్ డెట్" అయింది! అయిదు వందలు కట్టనందుకు రైతు కూలి నిజాయితీని అనుమానించి ఎడ్ల బండిని లాక్కుంది బ్యాంకు!!

—భాస్కర మధుసూదనరావు